Registered No. HSE/49. [Price : Rs.2-00 Paise

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

No. 31 ] AMARAVATI, THURSDAY, 25th NOVEMBER, 2021.

## ANDHRA PRADESH BILLS

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 25th November, 2021.

## L. A. Bill No. 31 of 2021

**A BILL TO AMEND THE ANDHRA PRADESH ROAD DEVELOPMENT CORPORATION ACT, 1998.**

Be it enacted by the Legislature of the State of Andhra Pradesh in the Seventy second year of the Republic of India as follows:-

Short title and commencement.

**1.** (1) This Act may be called the Andhra Pradesh Road Development Corporation (Amendment) Act, 2021.

(2) It shall come into force on such date as the State Government may, by notification, appoint.

Amendment of section 4.

Act No. 1 of 1998.

**2.** In the Andhra Pradesh Road Development Corporation Act, 1998, in section 4,-

(a) in sub-section (1),-

(i) for clause (a) and (b), the following shall be substituted, respectively, namely,-

"(a) Any member to be nominated
by the Government .................... Chairman;

(b) Spl. Chief Secretary / Prl.Secretary/
Secretary to Government,
Transport, Roads & Buildings Department
.................. Ex-Officio Vice-Chairman;

(ii) clause (c) shall be omitted.

(iii) for clause (d), the following shall be substituted, namely,-

"(d) Spl.Chief Secretary / Prl.Secretary /
Secretary to Government, Finance Department
.............................Ex-Officio Member;".

(b) in sub-section (3), after the words "under clauses", the clause "(a)," shall be inserted.

## STATEMENT OF OBJECTS AND REASONS

The Government of Andhra Pradesh established the Andhra Pradesh Road Development Corporation under the provisions of the Andhra Pradesh Road Development Corporation Act, 1998 (Act No.1 of 1998) for the development and maintenance of Roads in the State of Andhra Pradesh and other allied and incidental activities thereto.

The intention of the Government is now to appoint full time Chairman for focused approach on the developmental activities of Andhra Pradesh Road Development Corporation. At present as per the provisions of the Act, the Hon'ble Minister, Roads and Buildings is the Ex-Officio Chairman and Ex-Officio Vice-Chairman is the Chief Secretary to Government. To appoint full time chairman on nomination basis, the Act has to be amended suitably. Accordingly, it was proposed to amend Clauses (a),(b),(c) & (d) of sub-section (1) of section 4 of the Andhra Pradesh Road Development Corporation Act, 1998 and also proposed to amend sub-section (3) of section 4 of the said Act to enable the Corporation to pay remuneration and allowances to the Chairman.

In order to achieve the aforesaid object, the Government have decided to make suitable amendments to the Andhra Pradesh Road Development Corporation Act, 1998.

This Bill seeks to give effect to the above decision.

**M. SANKARA NARAYANA,**
MINISTER FOR ROADS AND BUILDINGS.

## FINANCIAL MEMORANDUM

1. The Proposal include:

i. Provision to amend Clauses (a),(b),(c) & (d) of sub-section (1) of section 4 of the Andhra Pradesh Road Development Corporation Act, 1998 to appoint full time chairman on nomination basis in place of Hon'ble Minister(R&B).

ii. Provision to amend Sub-section (3) of Section 4 of APRDC Act, 1998 (Act No.I. of 1998) to enable the Corporation to pay remuneration and allowances to the Chairman.

2. There will not be any burden on the exchequer of the Government due to the above amendments to APRDC Act, 1998 (Act No.1 of 1998). The remuneration and allowances will be paid by APRDC.

3. The terms and conditions for establishment new office of Chairman, APRDC will be examined separately.

**M. SANKARA NARAYANA,**
MINISTER FOR ROADS AND BUILDINGS.

**MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY.**

The Andhra Pradesh Road Development Corporation Bill, 2021 after it is passed by the Legislature of the State may be submitted to the Governor for his assent under Article 200 of the Constitution of India.

**M. SANKARA NARAYANA,**
MINISTER FOR ROADS AND BUILDINGS.

**P. BALAKRISHNAMACHARYULU,**
Secretary to State Legislature.

## ఆంధ్రప్రదేశ్ బిల్లులు

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

**ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో**

**2021, నవంబరు నెల, 25వ తేదీన ప్రవేశపెట్టబడినది.**

## 2021లోని 31వ శాసనసభ బిల్లు

**ఆంధ్రప్రదేశ్ రహదారి అభివృద్ధి కార్పొరేషన్ చట్టము, 1998ను సవరించుటకైన బిల్లు.**

భారత ప్రజారాజ్యపు డెబ్బై రెండవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలిచే ఈ క్రింది విధముగా శాసనము చేయబడినది:-

1. (1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ రహదారి అభివృద్ధి కార్పొరేషన్ (సవరణ) చట్టము, 2021 అని పేర్కొనవచ్చును. సంగ్రహనామము మరియు ప్రారంభము.

(2) ఇది రాష్ట్ర ప్రభుత్వము అధిసూచన ద్వారా నియతము చేయునట్టి తేదీన అమలులోనికి వచ్చును.

2. ఆంధ్రప్రదేశ్ రహదారి అభివృద్ధి కార్పొరేషన్ చట్టము, 1998లోని 4వ పరిచ్ఛేదములో,- 4వ పరిచ్ఛేదమునకు సవరణ. 1998లోని 1వ చట్టము.

(ఎ) ఉప-పరిచ్ఛేదము (1)లో,-

(i) ఖండము (ఎ) మరియు (బి)కు బదులుగా వరుసగా ఈ క్రింది వాటిని ఉంచవలెను, అవేవనగా,-

"(ఎ) ప్రభుత్వముచే నామనిర్దేశము చేయబడు ఎవరేని సభ్యుడు --- ఛైర్మన్;

(బి) ప్రత్యేక ప్రధాన కార్యదర్శి / ముఖ్య కార్యదర్శి / ప్రభుత్వ కార్యదర్శి, రవాణా, రహదారులు మరియు భవనముల శాఖ --- పదవీరీత్యా వైస్-ఛైర్మన్;

(ii) ఖండము (సి)ను వదిలివేయవలెను.

(iii) ఖండము (డి)కు బదులుగా ఈ క్రింది దానిని ఉంచవలెను, ఆదేదనగా,-

"(డి) ప్రత్యేక ప్రధాన కార్యదర్శి / ముఖ్య కార్యదర్శి/ ప్రభుత్వ కార్యదర్శి, ఆర్థిక శాఖ --- పదవీరీత్యా సభ్యుడు;".

(బి) ఉప-పరిచ్ఛేదము (3)లో "ఖండముల క్రింద" అను పదముల తరువాత ఖండము "(ఎ),"ను చొప్పించవలెను.

## ఉద్దేశాలు - కారణాలు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రహదారుల అభివృద్ధి మరియు నిర్వహణ మరియు ఇతర అనుబంధ మరియు వాటి ఆనుషంగిక కార్యకలాపాల కోసం ఆంధ్రప్రదేశ్ రహదారి అభివృద్ధి కార్పొరేషన్ చట్టము, 1998 (1998లో 1వ చట్టము)లోని నిబంధనల క్రింద ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము, ఆంధ్రప్రదేశ్ రహదారి అభివృద్ధి కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసింది.

ఆంధ్రప్రదేశ్ రహదారి అభివృద్ధి కార్పొరేషన్ అభివృద్ధి కార్యకలాపాలపై కేంద్రీకరణ విధానం కోసం పూర్తికాలం ఛైర్మన్‌ను నియమించడం ఇప్పుడు ప్రభుత్వము యొక్క ఉద్దేశ్యంగా ఉన్నది. చట్టంలోని నిబంధనల ప్రకారం ప్రస్తుతం రహదారులు మరియు భవనముల గౌరవ మంత్రివర్యులు, పదవీరీత్యా ఛైర్మన్‌గాను మరియు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పదవీరీత్యా వైస్-ఛైర్మన్‌గాను ఉన్నారు. నామనిర్దేశం ప్రాతిపదికపై పూర్తికాలం ఛైర్మన్‌ను నియమించడానికి చట్టమును తగురీతిగా సవరించవలసి యున్నది. తదనుసారంగా, ఆంధ్రప్రదేశ్ రహదారి అభివృద్ధి కార్పొరేషన్ చట్టము, 1998లోని 4వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1)లోని ఖండములు (ఎ), (బి), (సి) మరియు (డి)లను సవరించాలని ప్రతిపాదించడమయింది మరియు ఛైర్మన్‌కు పారితోషికం మరియు భత్యములను చెల్లించడానికి సదరు చట్టములోని 4వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (3)ను కూడా సవరించాలని ప్రతిపాదించడమయింది.

పైన పేర్కొన్న లక్ష్యమును సాధించుటకు, ఆంధ్రప్రదేశ్ రహదారి అభివృద్ధి కార్పొరేషన్ చట్టము, 1998కి తగు సవరణలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

ఈ బిల్లు పై నిర్ణయాన్ని అమలు చేయాలని ఉద్దేశిస్తున్నది.

**ఎమ్. శంకర నారాయణ,**

రహదారులు మరియు భవనముల శాఖ మంత్రి.

## ఆర్థిక వివరణ

1. ప్రతిపాదనలో ఈ క్రిందివి చేరి ఉన్నాయి:

   i. గౌరవ మంత్రివర్యులు (ఆర్&బి) స్థానంలో నామనిర్దేశం ప్రాతిపదికపై పూర్తికాలం ఛైర్మన్‌ను నియమించడం కోసం, ఆంధ్రప్రదేశ్ రహదారి అభివృద్ధి కార్పొరేషన్ చట్టము, 1998లోని 4వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1)లోని (ఎ), (బి), (సి) మరియు (డి) ఖండములను సవరించుటకు నిబంధన.

   ii. ఛైర్మన్‌కు పారితోషికం మరియు భత్యములను కార్పొరేషన్ చెల్లించడానికి వీలు కల్పించే విధంగా ఎపిఆర్‌డిసి చట్టము, 1998 (1998లోని 1వ చట్టము)లోని 4వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (3)ను సవరించుటకు నిబంధన.

2. ఎపిఆర్‌డిసి చట్టము, 1998 (1998లో 1వ చట్టము)కి పై సవరణల కారణంగా, ప్రభుత్వ ఖజానాపై ఏ విధమైన భారం ఉండదు. పారితోషికం మరియు భత్యములు ఎపిఆర్‌డిసి ద్వారా చెల్లించబడును.

3. ఛైర్మన్ యొక్క నూతన కార్యాలయం ఏర్పాటు కోసం నిబంధనలు మరియు షరతులను ఎపిఆర్‌డిసి ప్రత్యేకంగా పరిశీలిస్తుంది.

ఎమ్. శంకర నారాయణ,

రహదారులు మరియు భవనముల శాఖ మంత్రి.

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.**

ఆంధ్రప్రదేశ్ రహదారి అభివృద్ధి కార్పొరేషన్ (సవరణ) బిల్లు, 2021ను రాష్ట్ర శాసనమండలి ఆమోదించిన పిమ్మట భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

ఎమ్. శంకర నారాయణ,
రోడ్లు మరియు బిల్డింగ్స్ శాఖ మంత్రి.

**పి. బాలకృష్ణమాచార్యులు,**
రాష్ట్ర శాసన మండలి కార్యదర్శి.

Printed by the Commissioner of Printing at A.P. Legislative Assembly Printing Press, Amaravati.